క్లుప్తంగా

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధం



స్థానిక ప్రధాన రహదారుల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడు: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు మేము సిద్ధం అంటూ పోలీస్ కవాతును స్థానిక ప్రధాన సెంటర్‌లో, వీధుల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కూడలిలో ఎస్ఐ బత్తిన నాగబాబు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా కృషి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటుకు ముందుగా పోలీస్ కవాతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అసాంఘిక శక్తుల సమాచారం ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఎస్ఐ సూచించారు. పోలీస్ కవాతును ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

పీవీఎల్ పరామర్శ



రణస్తుల మహంకాళిని పరామర్శిస్తున్న పీవీఎల్, శ్రీనివాసరాజు

ఉండి: ఈ నెల 6వ తేదీ రాత్రి ఉండి పార్కు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ఉండి జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ భర్త నియోజకవర్గ బీసీ కన్వీనర్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కరణస్తుల మహంకాళిని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రీయ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు (వాసు) పరామర్శించారు. త్వరగా కోలుకుని రాబోయే ఎన్నికల్లో పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకులకు నియామక పత్రాల అందజేత



అంగన్‌వాడీ సహాయకురాలికి నియామక పత్రాలు ఇస్తున్న పీవీఎల్

కాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలనలో అన్ని వర్గాల ఉద్యోగులందరికీ ప్రత్యేక స్థానం ఉందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు.కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం నందు పాలకోడేరు మండలం నుంచి అంగన్‌వాడీ సహాయకులకు శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామానికి తోలేటి ఆదిలక్ష్మి, బంటుమిల్లి గ్రామానికి గుబ్బల విజయలక్ష్మి దుర్గలకు జాయినింగ్ (అపాయింట్మెంట్) పత్రాలను అందజేశారు. ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్నారులకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు మండలం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భీమవరంలో రథోత్సవం కారణంగా శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఇఇ ఫీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం చెప్పారు. పట్టణంలో నాచువారి సెంటర్, బేతనిపేట, రాజీవ్ గాంధీ బొమ్మ వీధి, నల్లంవారి వీధి, నల్లంవారి తోట, అంబేడ్కర్ నగర్, బ్రిడ్జిపేట, గొల్లంకి వారివీధి, కందిగట్లవారి వీధి, గరువుపేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. అలాగే ఆదివారం ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు నాచువారి సెంటర్, ముస్లిం స్ట్రీట్, ఫైర్ స్టేషన్ సెంటర్, జంక్షన్‌రైల్వే స్టేషన్, శ్రీనివాస సెంటర్, బ్రిడ్జిపేట, బంట్రోతులవారి వీధి, రైతు బజార్, అయ్యంగారి వీధి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని అహ్మద్‌ఖాన్ కోరారు.

ఉండి: మండలంలోని 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉండి, ఉప్పుగుంట, ఎన్నార్పీ అగ్రహారం, మహదేవపట్నం, వెలివర్రు, చిలుకూరు, చెరుకువాడ, కలిసిపూడి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ ఫీర్ అహ్మద్‌ఖాన్ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని డీఈఈ తెలిపారు.



భీమవరం(ప్రకాశం చౌక్): పంచారామక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు



భీమవరం(ప్రకాశం చౌక్): పంచారామక్షేత్రం సన్నిధిలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు



ఉండి: శివాలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు.



ఆకివీడు: లక్ష రుద్రాక్షల శివలింగానికి అభిషేకాలు చేస్తున్న మహిళలు

శివనామస్మరణతో మార్మోగిన పంచారామక్షేత్రం

- శైవ క్షేత్రాలకు భారీగా తరలివచ్చిన భక్తులు
- స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ గ్రంధి, శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజు

భీమవరం(ప్రకాశం చౌక్) : మహా శివరాత్రి పురస్కరించుకుని భీమవరం పంచారామక్షేత్రం శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగింది. వేలాదిగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక క్యూలైన్ల ద్వారా వెళ్లి శ్రీఉమాసోమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలమూల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించారు.

స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు:మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీఉమాసోమేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దాతలు ఏర్పాటు చేసిన మజ్జిగ, ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శ్రీఉమాసోమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాట్లు పరిశీలించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రవితేజ, కొయ్యే సుందర్‌రాజు, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డి.రామృకృష్ణంరాజు, ధర్మకర్తలు చెల్లబోయిన సూర్యప్రకాష్, నాచుశ్రీవల్లి, లక్కు త్రిమూర్తులు, నల్లం రాఘుబాబు, కుర్మాదాసు సత్య శ్రీనివాస్, సోమాదుల లీలాఈశ్వరీ, తాణాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల: శివాలయంలో బారులు తీరిన భక్తులు



ఆకివీడు: స్థానిక మాదివాడ శివాలయంలోని మహానందికి అభిషేకం చేస్తున్న దృశ్యం

శ్రీభీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో:

పట్టణంలో మరో శివక్షేత్రమైన శ్రీభీమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారికి శుక్రవారం తెల్లవారి జాము నుంచి నిర్విరామంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మహానందికి అభిషేకం

ఆకివీడు: మహాశివరాత్రి, మాస శివరాత్రి ఒకే రోజు రావడంతో మహానందికి శుక్రవారం అఖండ అభిషేకాలు నిర్వహించారు. వివిధ పండ్ల రసాలు, ఆవుపాలు, నెయ్యి, తేనె, విభూధి, గంధం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. నందికి అభిషేకాలు చేసిన అనంతరం పూలతో అలంకరించారు.

యనమదుర్రు శ్రీ శక్తీశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

భీమవరం అర్బన్: శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం మండలంలో చినఅమిరం, అనాకోడేరు, గొల్లవానితిప్ప, యనమదుర్రు, దిరుసుమర్రు తదితర గ్రామాల్లో శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. యనమదుర్రులో ఎంతో పురాతన దేవాలయమైన శక్తీశ్వరస్వామి దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల సత్యనారాయణ, కొండమంచిలి తమ్మిరాజులు శక్తీశ్వరస్వామికి సహస్రనామార్చన, పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దిరుసుమర్రులో గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ గంగా భ్రమరాంభిక సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభిషేక ప్రియుడికి అఖండ అభిషేకాలు

ఆకివీడు: అభిషేక ప్రియుడికి నిలువెల్లా అఖండ అభిషేకాలతో శివ క్షేత్రాలు ఉప్పొంగాయి. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల వద్ద తెల్లవారు జామునుంచి భక్తులు తండోప తండాలుగా వెళ్లి క్యూలైన్ లో స్వామిని దర్శించుకున్నారు. స్థానిక రాజ రాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో లక్ష రుద్రాక్ష సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. స్థానిక మాదివాడ మల్లేశ్వరస్వామి, పురాతన భీమేశ్వరస్వామి, పిల్లలమర్రి అగ్రహారంలోని వేంకట లింగేశ్వరస్వామి ఆలయంలలో అభిషేకాలు నిర్వహించారు.ఆయా దేవాలయాల్లో స్వామి వార్ల కల్యాణం వైభవోపేతంగా జరిగింది. వివిధ గ్రామాల్లో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి.

వాడవాడలా శివుడికి ప్రత్యేక పూజలు

ఉండి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో శివన్నామస్మరణ మారుమ్రోగింది. దీనిలో భాగంగా ఉండి రాజులపేటలో పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి వారి ఆలయంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.అలాగే ఉప్పులూరు, కోలమూరు, యండగండి, చెరుకువాడ, మహదేవపట్నం, ఎన్నార్పీ అగ్రహారం, వాండ్రం, కలిసిపూడి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

శివనామస్మరణతో కిటకిటలాడిన శివాలయాలు

కాళ్ల: మహాశివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజాము నుంచే మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మండలంలోని పెదఅమిరం, సీసలి, కలవపూడి, కాళ్ల, కాళ్లకూరు, కోపల్లె, వేంపాడు, ఏలూరుపాడు, బొండాడ గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. జువ్వలపాలెంలో, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు

- మారుమూల ప్రాంతానికి సైతం తాగునీరు అందిస్తాం
- 4వ వార్డులో ఓహెచ్‌ఆర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ గ్రంధి



ఓహెచ్ఆర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణానికి మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రెండు పూటలా పుష్కలంగా మంచినీరు అందేలా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులో అమృత్ ఫేజ్1లో నిర్మించిన 12 లక్షల (పూటకు) సామర్ధ్యం గల ఓహెచ్ఆర్ (వాటర్ ట్యాంక్) ఆయను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత పథకంలో పట్టణంలో 4వ వార్డు, దుర్గాపురం, బీసీ కాలనీల్లో ఓహెచ్ఆర్‌లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. వాటిలో నాల్గువ వార్డులోని వాటర్ ట్యాంక్‌ను ముందుగా ప్రారంభించామని 11వ తేదిన దుర్గాపురం వాటర్ ట్యాంక్, బీసీ కాలనీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ మూడు వాటర్ ట్యాంక్‌లను ఉపయోగించుకుని రెండూ పూటలా ఒకే సమయంలో పట్టణ ప్రజలకు పుష్కలంగా మంచినీరు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో 30 హెచ్‌పీ మూడు మోటర్లతో 1.80 కోట్ల లీటర్ల నీటిని భీమవరం పట్టణానికి సరఫరా చేస్తుండగా కొత్తగా ప్రారంభించుకున్న ఫిల్టరేషన్ ప్లాంట్, 150 హెచ్‌పీ మోటార్స్ 3ను అందుబాటులోకి తీసుకురావడంతో 3.80 కోట్లు లీటర్ల నీటిని సరఫరా చేయగలుగుతున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత పైపుల చెరువు రోడ్డులో 120 ఎకరాలు భూమి సేకరించి అందులో 60 ఎకరాలు మంచి నీటి చెరువును తవ్వించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలం క్రితం తవ్విన మంచినీటి చెరువు పూడుకు పోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందన్నారు. నూతనంగా నిర్మించిన ఫిల్టరేషన్ ప్లాంట్, ఓహెచ్ఆర్‌లకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా ఎంపీ మిథున్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సహకారంతో విద్యుత్ సరఫరా సులభంగా తీసుకురాగలిగామన్నారు. భీమవరంలో మారుమూల ప్రాంతానికి సైతం మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతనంగా ప్రారంభించిన ఓహెచ్ఆర్ నుంచి రోజుకు 24 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయడం, సుమారు 2100 కుళాయిలకు పుష్కలంగా మంచినీరు అందుతుందన్నారు. భవిష్యత్‌లో భీమవరం పట్టణానికి మంచినీటి సమస్య లేకుండా పూర్తి స్థాయిలో వాటర్ సరఫరా అభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, పబ్లిక్ హెల్త్ డీఈ ఆర్.విజయ్, ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, ఏఎస్ రాజు, అల్లూరి నాగవల్లి, పాలవెల్లి మంగ, పెన్మాడ శ్రీను, మాదిరెడ్డి శ్రీనివాస్, గాదిరాజు రామరాజు, పేరిచర్ల సత్యనారాయణరాజు, రుద్రాక్షల శ్రీనివాస్, నందమూరి ఆంజనేయులు, కరీముల్లా బాషా, కొప్పుల సత్యనారాయణ, ములపర్తి స్వామి, చెల్లబోయిన సూర్యప్రకాష్, గుంటి ప్రభు, యడ్ల పుష్ప, కైలా పాండు రంగారావు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



ఉండి జంగాల కాలనీలో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఉండి జంగాల కాలనీలో మండల పరిషత్, పంచాయతీ సంయుక్తంగా రూ.9 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డుకు ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, గ్రామ సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ఆధ్వర్యంలో పీవీఎల్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు అది చేస్తున్నాం ఇది చేస్తున్నాం అంటూ కొబ్బరికాయలు కొట్టి గతంలో టీడీపీ ప్రజాప్రతినిధులు ఓట్లు దండుకున్నారని విమర్శించారు. అయితే జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు సమస్య ఎక్కడ ఉందో అక్కడికక్కడే పరిష్కారం చూపించామన్నారు. ప్రతి గ్రామంలోను సీసీ రోడ్లు, పక్కా,అండర్ గ్రౌండ్ డ్రెయిన్‌లు వంటివి నిర్మాణం చేస్తున్నామన్నారు. గ్రామాలను ఇప్పటికే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్‌లు, ఫిల్టర్ బెడ్‌లు, మైక్రో ఫిల్టర్‌లు, పైపులైన్ విస్తరణ పనులు చేపట్టి గ్రామాల్లో వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద సృజనాత్మక కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, కమతం బెనర్జీ, ఎంపీటీసీ గిరడ రమణ, బ్యాంక్ డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, మునుకోలు సింహాచలం, గిరడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

10న ఉచిత నేత్రవైద్య శిబిరం

ఉండి: ఉండి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి కూనపరాజు అప్పలరాజు, సీతమ్మ లయన్స్ ఆడిటోరియంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. భీమవరానికి చెందిన ఐడియల్ విజన్ సూపర్‌స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే నేత్రవైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

మహిళలను గౌరవిద్దాం

ఉండి: ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో మహిళలకు సముచిత గౌరవం లభిస్తూనే ఉందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఉండిలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుండాబత్తుల సుబ్బారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రీయ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వాసు) ముఖ్య అతిధులుగా హాజరై వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా, సామాజికంగా మహిళలకు ప్రథమ స్థానం ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, కమతం బెనర్జీ, ఎంపీటీసీ మోరా జ్యోతి, యేడిద వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు, కొప్రపాటి అనిత,గలావిల్లి ధనుంజయ, వైస్ ఎంపీపీ గుత్తుల కనకమహాలక్ష్మీ, బేతాళ పుష్ప,రావూరి గ్రేస్, అంగర రాంబాబు, నిమ్మల కేశవకుమార్,రాయి సతీష్, శేషాద్రి శ్రీను, విజయ్,సూరవరపు వెంకటాచార్యులు, వర్రే పైడియ్య, గుండాబత్తుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మరింతగా రాణించాలి

భీమవరం: నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉంటున్నా మహిళలు మరింతగా రాణించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ముక్కు వెంకటసత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం భీమవరం పీఎస్ఎమ్ గరల్స్‌హైస్కూల్లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. యూనియన్ ప్రధానకార్యదర్శి పార్థసారధిరెడ్డి, ఈశ్వరరావు, జె సుధారాణి, జి సుమలత, ఎ జ్యోతి, వర్ధిని, భవానిప్రసాద్, సునీత, శాంతి,త్రినాధ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంలో ఉపాధ్యాయులకు సత్కారం

భీమవరం: పట్టణంలోని ఉమా సోమేశ్వర వాకర్స్, మహిళా వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక పీఎస్ఎమ్ గరల్స్‌హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం జె సుధారాణి, ఉపాధ్యాయులు ఎంకేఎస్ఎస్ మహాలక్ష్మి, కె శ్రావణి, కె అన్నామణి, ఎ గౌరీసత్యసుధ, ఐ మెర్సీఎలిజబెత్‌లను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లం రఘుబాబు, అధ్యక్షుడు మెంటే పూర్ణచంద్రరావు, మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ, శీలం మార్టిన్‌బాబు, జవ్వాది దాశరధీశ్రీనివాస్, మోపిదేవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉండి: వివిధ శాఖల ఉద్యోగులను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, తదితరులు



ఆకివీడు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



ఆకివీడు:తహసీల్దార్ వెంకటేశ్వరిని సత్కరిస్తున్న జామి హైమావతి



భీమవరంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

సెయింట్ మేరీస్ ఆస్పత్రిలో

భీమవరంలో సెయింట్ మేరీస్ ఆస్పత్రిలో మహిళా దినోత్సవాన్ని ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా 24 మంది డాక్టర్లు, సిస్టర్స్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రినుు, ఆర్మదా, అమల, చెరుకువాడ రంగసాయి, చెల్లబోయిన రంగారావు, ఉండపల్లి రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

ఉన్నత స్థితిలో మహిళలు

ఆకివీడు: మహిళలు అన్న రంగాల్లో ఎదగాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వరిని శుక్రవారం ఆమె సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్‌లు నిమ్మల నాగు, దొడ్డి జగదీష్, ఎండీ.ఆలీ, నాయకులు జోగి నాగరాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

వీరవాసరం:మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడితేనే సమాజం ప్రగతిపథంలో నిలుస్తుందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీరవాసరం గ్రామ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, చికిలే మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



భీమవరం యూనియన్ బ్యాంకులో మహిళా ఉద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ పాలకోడేటి నిరూపమ, కనకలక్ష్మీదేవి, బ్యాంకులోని మహిళా ఉద్యోగులను రీజినల్ హెడ్ పి సంగీతకుమారి చేతుల మీదుగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ హెడ్ ఆర్ దివాకర్, ఎస్ఎస్‌వీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.